teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 306 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 19 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## మరో మూడురోజుల్లో మొదలు కానున్న పది పరీక్షలు



హాజరుకానున్న5 లక్షల 9 వేల 403 మంది విద్యార్థులు

ఇప్పటికే హాల్ టికెట్స్ విడుదల

సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారుల సూచన

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు మరో మూడురోజుల్లో మొదలవనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 21న తేదీ నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఈ పరీక్షలకు

మిగతా 2 లో




## అసెంబ్లీ వేదికగా రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభం

02

రూ.4 లక్షల రుణాలు ఇవ్వబోతున్న సర్కార్

60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ



## నేడు సమావేశం కానున్న తెలంగాణ కేబినెట్

బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం

02




## ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానానికి

# గ్రీన్ సిగ్నల్

కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రక్రియను ప్రారంభించనున్నట్లు స్పష్టం



02

కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకున్నది. ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఆధార్‌తో ఓటర్ కార్డు అనుసంధాన ప్రక్రియను ప్రారంభించబోతున్నట్లు ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది.

## ఐదు ఒప్పందాలపై భారత్- న్యూజిలాండ్ సంతకాలు

రెండు దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు



02

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు



హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ

మిగతా 2 లో



## ఓయూలో రోడ్డుపై విద్యార్థుల ఆందోళన

బాత్రూం పైకప్పు పెచ్చులు పడటంతో విద్యార్థికి గాయాలు

తమకు భద్రత కల్పించాలని డిమాండ్

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్నారు. ఓయూ టెక్నాలజీ హాస్టల్ బాత్రూం పైకప్పు పెచ్చులు ఊడి మీద పడటంతో ఓ విద్యార్థికి గాయాలు అయ్యాయి. దీంతో ఆ విద్యార్థిని ఆసుపత్రికి

మిగతా 2 లో


## ప్లాన్ ప్రకారం డెవలప్ చేయనున్న ఫ్యూచర్ సిటీ

ఏఏ ప్రాంతాలు కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి



హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): బల్దియా, హెచ్ఎండీఏ తరహాలో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నగరంలోని మూడు సిటీలతో పాటు నాలుగో సిటీగా ఫ్యూచర్‌సిటీని డెవలప్ చేయాలని నిర్ణయించి అథారిటీ ఏర్పాటు చేశారు. అయితే, ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను

మిగతా 2 లో



## హైకోర్టులో డ్రోన్ ఎగురవేసిన కేసులో "కేటీఆర్‌పై" విచారణ

మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతం: పబ్లిక్ ప్రాసిక్యూటర్

నిషిద్ధ ప్రాంతంగా కేంద్రం నుంచి నోటిఫికేషన్ లేదు : కేటీఆర్ న్యాయవాది

తీర్పును రిజర్వు చేసినహైకోర్టు

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం

మిగతా 2 లో



## అసెంబ్లీ ఎదుట బీజేపీ ఎమ్మెల్యేల నిరసన

మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపనలు

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో శాసనసభ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో అసెంబ్లీ ఎదుట బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకునే




## తెలంగాణ హెూంశాఖలో భారీగా ప్రమోషన్లు

తాజాగా 15 మంది డీఎస్పీలను అడిషనల్ ఎస్పీలుగా ప్రమోట్

ఈ మేరకుహెూంశాఖ ఉత్తర్వులు జారీ

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ హెూంశాఖలో భారీగా ప్రమోషన్లు జరుగుతున్నాయి. తాజాగా 15 మంది డీఎస్పీలను అడిషనల్ ఎస్పీలుగా ప్రమోట్

మిగతా 2 లో

## స్కూటీలు ఇవ్వాలంటూ ప్లకార్డులతో వెరైటీ నిరసన

హామీల అమలు విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన



హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. సోమవారం శాసనమండలి ఆవరణంలో మిర్చి రైతులను ఆదుకోవాలని మెడలో మిరపకాయల దండలతో నిరసనకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మంగళవారం ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలంటూ స్కూటీల ప్లకార్డులతో వెరైటీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్



## దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో జరగనున్న చర్చ

యాదగిరిగుట్ట ఆలయ పాలక మండలి ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ

మిగతా 2 లో

# ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్

న్యూ ఢిల్లీ, మార్చి 18 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకున్నది. ఓటర్ ఐడీతో ఆధార్ అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఆధార్‌తో ఓటర్ కార్డు అనుసంధాన ప్రక్రియను ప్రారంభించబోతున్నట్లు ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. మంగళవారం పలుశాఖల ముఖ్య కార్యదర్శులతో సీఈసీ సమావేశమైంది. దేశమంతా ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ అత్యంత వేగంగా జరపాలని నిర్ణయించింది. దీనివల్ల దొంగ ఓట్లను పూర్తిగా నివారించొచ్చని ఈసీ అభిప్రాయపడింది. ఆధార్ కార్డుతో పాటు ఓటర్ ఐడీ అనుసంధానమయితేనే ఇక నుంచి ఓటింగ్‌కు ఇక అనుమతించాలని ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాలతో పాటు రిగ్గింగ్ వంటివి జరిగే ప్రాంతాల్లో ఇది చాలా ఉపయోగకరంగా ఉండనుందని పేర్కొంది. దీంతో ఈసీ తీసుకున్న ఈ తాజా నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఓటరు ఐడీల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఇటీవల అనేక ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. నకిలీ ఓటరు జాబితా ద్వారా మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ఫలితాలు తారుమారు అయ్యాయని పలు పార్టీలు విమర్శలు చేశాయి. ఈ నేపథ్యంలో ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తే ఈ సమస్యలు అన్నింటికి చెక్ పెట్టొచ్చని భావించి కేంద్రం ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




## ఓయూలో రోడ్డుపై విద్యార్థుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన తోటి విద్యార్థులు యూనివర్సిటీలో రాస్తారోకో నిర్వహిస్తున్నారు. ఓయూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలా జరిగిందని, హాస్టళ్లలో మరమ్మత్తులు చేయించాలని ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని మండిపడుతున్నారు. కనీసం హాస్టల్ మార్చి కొత్తగా నిర్మించిన హాస్టళ్లను కేటాయించాలని కోరినా పట్టించుకోవట్లేదని అన్నారు. విద్యార్థుల భద్రత వీసీ పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల రాస్తారోకోతో ఓయూ పోలీసులు అప్రమత్తమై ఓయూకు వెళ్లే రహదారులను మూసివేశారు. కాగా ఇటీవలే ఓయూలో ఆందోళనలు, నిరసనలు రాస్తారోకోలు, బందులు చేపట్టకుండా ఆంక్షలు విధిస్తూ ఓయూ అధికారులు సర్క్యులర్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## హైకోర్టులో డ్రోన్ ఎగురవేసిన కేసులో "కేటీఆర్‌పై" విచారణ

మొదటి పేజీ తరువాయి

విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. సాక్ష్యులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## స్కూటీలు ఇవ్వాలంటూ ప్లకార్డులతో వెరైటీ నిరసన

మొదటి పేజీ తరువాయి

వద్ద మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఈ 15 నెలల కాలంలో లక్షన్నర కోట్ల అప్పులు తెచ్చారు కానీ ఆడపిల్లలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడు తులం బంగారం ఇస్తామని చెప్పి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కనీసం రివ్యూ కూడా లేకపోవడం దారుణం అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చి స్కూటీలు ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. మీ మాటలు ఎవరూ నమ్మరని ప్రియాంక గాంధీ చేత ఈ హామీ ఇప్పించారు. ఇవాళ ప్రియాంక గాంధీనే ప్రశ్నిస్తున్నాం. మీ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా స్కూటీలు ఎక్కడా అని ప్రశ్నించారు. స్కూటీ హామీ వెంటనే అమలు చేయాలని విద్యార్థులంతా ప్రియాంక గాంధీకి లేఖలు రాస్తామన్నారు.

## అసెంబ్లీ ఎదుట బీజేపీ ఎమ్మెల్యేల నిరసన

మొదటి పేజీ తరువాయి



ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ అసెంబ్లీ ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డితో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల పేరు చెప్పి గద్దెనెక్కి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా వైఫల్యాన్ని అసెంబ్లీ సాక్షిగా బీజేపీ ఎమ్మెల్యేలు నిలదీశారని తెలిపారు. అలాగే ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న బీజేపీ ఎమ్మెల్యేల ధాటిని తట్టుకోలేక నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ అసెంబ్లీ ఆవరణలో బైఠాయించామని బీజేపీ ఎమ్మెల్యేలు చెప్పుకొచ్చారు. కాగా శాసన సభ సమావేశాలకు వస్తున్న బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని మార్గమధ్యంలో పోలీసులు అరెస్ట్ చేసి తరలించారు.

దీనిపై ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతూ, వారికిచ్చిన హామీలను నెరవేర్చాలంటూ రేవంత్ రెడ్డి చేతగాని తనాన్ని బట్టబయలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరాడనివ్వకుండా చేస్తున్న బిజెపి ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రానివ్వడం లేదని అన్నారు. అలాగే బీజేపీ ఎమ్మెల్యేలకు మాట్లాడే సమయం ఇవ్వకుంటే తమ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకత పోతుందని ఇలా చేస్తున్నారని తెలిపారు. ఇక ఇలాంటి పిట్ట బెదిరింపులకు బీజేపీ నాయకులు భయపడతారని అనుకోవడం కాంగ్రెస్ వెర్రితనమని, ఏది ఏమైనా, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీజేపీ నాయకులు ఎండగడతూనే ఉంటారని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా కాంగ్రెస్ పై బీజేపీ పోరాటం చేస్తూనే ఉంటుందని ఏలేటి అన్నారు.

## తెలంగాణ హోంశాఖలో భారీగా ప్రమోషన్లు

మొదటి పేజీ తరువాయి




చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్పీలను ఏఎస్పీలుగా ప్రమోషన్ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించడంతో మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు హోం శాఖ స్పెషల్ సెక్రటరీ రవిగుప్తా. ప్రమోషన్ పొందిన డీఎస్పీలు 15 రోజుల్లో డీజీపీకి రిపోర్ట్ చేయవలసిందిగా పేర్కొన్నారు. ప్రమోషన్లు పొందిన వారందరూ డీజీపీ తెలంగాణకు రిపోర్ట్ చేయనున్నారు.

**ఏఎస్పీ లుగా ప్రమోషన్ పొందిన వారి లిస్టు:**

టీఎమ్ఎన్ బాజ్జీ (ఏసీపీ, షీ టీమ్స్, రాచకొండ),
కె.శ్రీకాంత్ (డీఎస్పీ, %ఎడజు)
ఎస్.శ్రీనివాస్ రావు (ఏసీపీ, ఎస్బీ సెక్యూరిటీ, నిజామాబాద్)
సి.కుశల్కర్ (ఏసీపీ, ట్రాఫిక్, మహేశ్వరం రాచకొండ),
జి.నరేందర్ (ఏసీపీ, టాస్క్ ఫోర్స్, కరీంనగర్),
పి.వెంకటరమణ (ఏసీపీ, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్)
ఎస్.చంద్రకాంత్ ( ఏసీపీ, సీసీఎస్, సైబరాబాద్)
వి.రఘు (ఏసీపీ, కాచిగూడ, హైదరాబాద్)
కె.పూర్ణచందర్ (ఏసీపీ, హైదరాబాద్ సెక్రటేరియట్)
జి.హన్మంతరావు (ఏసీపీ, బాల్ నగర్, సైబరాబాద్)
కె.శ్రీనివాసరావు (ఏసీపీ, శంషాబాద్ సైబరాబాద్)
జి.రమేష్ (డీఎస్పీ, ఎస్బీ, నల్గొండ)
యం.సుదర్శన్ (డీఎస్పీ, జీహెచ్ఎంసీ)
ఎన్.ఉదయ్ రెడ్డి (డీఎస్పీ, ఏసీబీ)
ఎన్.శ్యాం ప్రసాద్ రావు (డీఎస్పీ, సీఐడీ)

# అసెంబ్లీ వేదికగా రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభం

### రూ.4 లక్షల రుణాలు ఇవ్వబోతున్న సర్కార్

### 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అసెంబ్లీ వేదికగా రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ స్కీమ్‌లో భాగంగా నిరుద్యోగులకు రూ.4 లక్షల రుణాలు ఇవ్వబోతున్నారు. ఇందులో 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడీ కూడా అందిస్తోంది. తాజాగా ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు, అర్హతలను, బిజినెస్ ప్లాన్స్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీల్లోని యువతీ, యువకులకు ఈ పథకం వర్తింపజేస్తోంది. ఒక రేషన్ కార్డులోని సభ్యులలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తించనుందని స్పష్టం చేశారు.




**దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు:**

1. ఆధార్
2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు
3. పాన్ కార్డు
4. Passport ఫోటో
5. లబ్ధిదారుడి ఫోన్ నంబర్

**ఉపాధి అంశాలు :**

వ్యవసాయ అంశాలు

1. ఎద్దుల బండ్లు
2. ఆయిల్ ఇంజిన్
3. పంప్ సెట్
4. ఎయిర్ కంప్రెషర్
5. పత్తి సేకరణ యంత్రం
6. వేరుశనగ మిషన్
7. వర్మీ కంపోస్ట్.
8. ఆయిల్ ఫామ్ పంట

**పశుపోషణ**

1. గేదెలు
2. ఆవులు
3. డైరీ ఫారం
4. కోడిగుడ్ల వ్యాపారం
5. చేపల వ్యాపారం
6. మేకల పెంపకం
7. పాల వ్యాపారం
8. పౌల్ట్రీ ఫారం
9. గొర్రెల పెంపకం

**సొంత వ్యాపారం**

1. ఎయిర్ కూలర్ల వ్యాపారం
2. స్టీల్ సామాన్ల వ్యాపారం
3. ఆటోమొబైల్ షాపు
4. బేకరీ షాపు
5. గాజుల దుకాణం
6. హెయిర్ కటింగ్ షాపు
7. బుట్టల తయారీ షాపు
8. బ్యూటీ పార్లర్ షాపు
9. జనరల్ స్టోర్
10. ఇటుకలు తయారీ వ్యాపారం
11. డిష్ టీవీ ల ఏర్పాటు
12. వడ్రంగి షాపు
13. సీసీ కెమెరాల రిపేర్ షాప్
14. ఎలక్ట్రిక్ షాపు
15. ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ కేంద్రం వైరింగ్ కేంద్రం
16. మగ్గం టైలరింగ్
17. చెప్పులు అమ్మే దుకాణం
18. పండ్ల వ్యాపార కేంద్రం
19. పండ్ల రసాల దుకాణం
20. బట్టల దుకాణం
21. కిరాణం జనరల్ స్టోర్
22. జనరేటర్ షాప్
23. గిఫ్ట్ ఆర్టికల్ షాప్
24. బంగారు నగల దుకాణం
25. పిండి గిర్ని కేంద్రం
26. హోటల్ ఏర్పాటు
27. ఐస్ క్రీమ్ పార్లర్ ఏర్పాటు
28. ఐరన్ బిజినెస్
29. లేడీస్ కార్నర్
30. లాండ్రీ షాపు డ్రై క్లీనింగ్
31. పేపర్ ప్లేట్ల తయారీ
32. లైట్స్ డెకరేషన్ సౌండ్ సిస్టం
33. అగరబత్తుల తయారీ
34. మినీ సూపర్ బజార్
35. మెడికల్ అండ్ జనరల్ స్టోర్
36. ఆటో టిఫిన్ సెంటర్
37. మోటార్ మెకానిక్
38. మోటార్ అండ్ పైప్ లైన్
39. మటన్ షాపు
40. పాన్ షాపు
41. పేపర్ బ్యాగుల తయారీ
42. ఫోటో అండ్ వీడియో షాపు
43. పిండి గిర్ని
44. ఫిల్టర్ వాటర్ కేంద్రం
45. రెడిమేడ్ బట్టల దుకాణం
46. చీరల వ్యాపారం
47. స్లాబ్ కటింగ్ మిషన్
48. స్ప్రే పెయింటింగ్ మిషన్
49. స్టీల్ అండ్ సిమెంట్
50. స్టిచింగ్ మిషన్
51. సప్లయర్స్ షాపు
52. మిఠాయిల షాపు
53. టైలరింగ్
54. వెల్డింగ్ షాపు
55. వాటర్ సర్వీసింగ్ సెంటర్
56. కూరగాయల వ్యాపార షాపు
57. టిఫిన్ అండ్ టీ షాప్
58. టీవీ మెకానిక్ షాప్
59. సెల్ ఫోన్ రిపేర్ షాప్
60. సిమెంటు ఐరన్ షాపు
61. సెంట్రింగ్ పరికరాల షాపు
62. చెప్పుల తయారీ షాపు
63. చికెన్ సెంటర్
64. బట్టల వ్యాపారం
65. కాఫీ హోటల్
66. కాంక్రీట్ మిల్లర్స్ పరికరాలు
67. కూల్ డ్రింక్ షాప్
68. క్రేన్
69. క్రరీస్ పాయింట్
70. సైకిల్ మెకానిక్
71. వ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు
72. డీజిల్ ఆటో
73. డిజిటల్ కెమెరా షాపు
74. సెటప్ బాక్స్ ల ఏర్పాటు
75. కూరగాయల దుకాణం

దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 4వ తేదీవరకు అవకాశం కల్పించారు.

## ఐదు ఒప్పందాలపై భారత్- న్యూజిలాండ్ సంతకాలు

న్యూ ఢిల్లీ, మార్చి 18 (తీన్మార్ న్యూస్): భారతదేశం మరియు న్యూజిలాండ్ రక్షణ, విద్య, క్రీడలు, ఉద్యానవన మరియు అటవీ రంగాలలో ఐదు ఒప్పందాలపై సంతకం చేశాయి. రెండు వైపులా అధీకృత ఆర్థిక ఆపరేటర్ పరస్పర గుర్తింపు ఒప్పందాన్ని కూడా మార్పిడి చేసుకున్నాయి. రెండు దేశాలు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించినట్లు మరియు నిపుణులు మరియు నైపుణ్యం కలిగిన కార్మికుల కదలికను సులభతరం చేసే ఏర్పాటుపై చర్చలు ప్రారంభించినట్లు ప్రకటించాయి. న్యూజిలాండ్ ఇండో-పసిఫిక్ మహాసముద్రాల చొరవలో చేరింది మరియు విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమిలో సభ్యురాలిగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న న్యూఢిల్లీలో తన న్యూజిలాండ్ కౌంటర్ క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరిపారు. ఈ చర్చలు భారతదేశం-న్యూజిలాండ్ సంబంధాల యొక్క వివిధ అంశాలను కవర్ చేశాయి. ద్వైపాక్షిక సంబంధంలోని వివిధ అంశాలపై వారు వివరణాత్మక చర్చలు జరిపారని మరియు రక్షణ మరియు భద్రతా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు సంస్థాగతీకరించాలని రెండు వైపులా నిర్ణయించాయని శ్రీ మోడీ తన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వ్యాయామాలు, శిక్షణ మరియు ఓడరేవు సందర్శనలతో పాటు, రక్షణ పరిశ్రమలో పరస్పర సహకారం కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తామని ఆయన అన్నారు. పరస్పర వాణిజ్యం మరియు పెట్టుబడుల సామర్థ్యాన్ని పెంచే రెండు దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి చెప్పారు. ఉగ్రవాద, వేర్పాటువాద, మరియు రాడికల్ శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం మరియు న్యూజిలాండ్ సహకరించుకుంటూ ఉంటాయని శ్రీ మోదీ అన్నారు. రెండు వైపులా స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన మరియు సంపన్నమైన ఇండో-పసిఫిక్‌కు మద్దతు ఇస్తున్నాయని మరియు విస్తరణవాదం కాదు, అభివృద్ధి విధానాన్ని విశ్వసిస్తాయని ప్రధానమంత్రి మోదీ అన్నారు. పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని సాధించడానికి ఇరువైపులా ఎదురుచూస్తున్నట్లు శ్రీ లక్సన్ తన ప్రకటనలో తెలిపారు. న్యూజిలాండ్ భారతదేశంలో తన దౌత్య ఉనికిని పెంచుకుంటుందని ఆయన అన్నారు. తరువాత, ఖలిస్తానీ అంశాలపై చర్చలకు సంబంధించిన ప్రశ్నకు సంబంధించి విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (తూర్పు) జైదీప్ మజుందార్ మీడియాతో మాట్లాడుతూ, ఇద్దరు నాయకుల మధ్య జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందని అన్నారు.

న్యూజిలాండ్ ప్రధాన మంత్రి మరియు ఆయన ప్రతినిధి బృందం రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షురాలు ద్రౌపది ముర్మును కూడా కలిశారు. సోమవారం సాయంత్రం న్యూఢిల్లీలో జరిగిన 10వ రైసినా డైలాగ్‌ను ప్రధాని మోదీ మరియు శ్రీ లక్సన్ సంయుక్తంగా ప్రారంభించారు. తన ముఖ్యోపన్యాసంలో, శ్రీ లక్సన్ మాట్లాడుతూ, భారతదేశం మరియు న్యూజిలాండ్ ప్రపంచంలోనే అత్యంత ఆర్థికంగా డైనమిక్ ప్రాంతంలో భాగం కావడం అదృష్టమని అన్నారు.

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

మొదటి పేజీ తరువాయి

పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు.

## నేడు సమావేశం కానున్న తెలంగాణ కేబినెట్

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ మంగళవారం సమావేశం కానున్నది. ఉదయం 9:30 గంటలకు భేటీ అయి రాష్ట్ర బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది. ఆ తర్వాత ఉదయం 11:45 నిమిషాలకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. ఇది రేవంత్ సర్కార్ ప్రవేశపెడుతున్న రెండో బడ్జెట్ కావడంతో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నది అనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్లాన్ ప్రకారం డెవలప్‌చేయనున్న ఫ్యూచర్ సిటీ

మొదటి పేజీ తరువాయి

ప్లాన్‌ప్రకారం డెవలప్‌చేయనున్నారు. దీంతో ఏపీ ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది.

**12 జోన్లుగా**

ఎఫ్‌సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా, ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు. అలాగే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా వచ్చి చేరాయి. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(టీజీఐఐసీ) ఆధ్వర్యంలో ఎకనామిక్ జోన్, ఇండస్ట్రియల్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలో కాంప్రహెన్సివల్ మాస్టర్‌ప్లాన్‌తో పాటు మల్టీమోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా కల్పించనున్నారు. అథారిటీ పరిధిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్‌లతో కలిపి 12 జోన్లుగా విస్తరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో జరగనున్న చర్చ

మొదటి పేజీ తరువాయి

యాదగిరిగుట్ట దేవస్థానానికి ఆలయ పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు. 18 మంది సభ్యులతో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఉంటుందని, వీరి పదవీ కాలం రెండు సంవత్సరాలుగా పేర్కొన్నారు. కాగా బోర్డు ఛైర్మన్ కు, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని, డీఏలు మాత్రం ఉంటాయని అన్నారు. ఆలయ ఈవోగా ఐఏఎస్ అధికారి ఉంటారని వెల్లడించారు. బోర్డు బడ్జెట్ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని బోర్డు ఆధ్వర్యంలో, యాదగిరిగుట్టలో విద్యాసంస్థలను, ఆధ్యాత్మిక పాఠశాలలను నెలకొల్పి, నిర్వహించవచ్చునని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాష్ట్రంలోని దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగిందన్నారు. గతంలో యాదగిరి గుట్టలో సాధారణ భక్తులకు సరైన సదుపాయాలు లేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లు ఖర్చు చేసి వసతులు ఏర్పాటు చేసిందన్నారు. ఇంకా మంచి సౌకర్యాల కల్పనకు పాలకమండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. పాలకమండలి ఆధ్వర్యంలో యాదగిరిగుట్టను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. తెలంగాణలో రూ.100 కోట్ల ఆదాయం వచ్చే అలయాలన్నీ దేవాదాయశాఖ ఆధ్వర్యంలోనే పనిచేస్తాయని సురేఖ పేర్కొన్నారు.

## మరో మూడురోజుల్లో మొదలు కానున్న పది పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

5 లక్షల 9 వేల 403 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందుకోసం 2,650 పరీక్షా కేంద్రాలను బోర్డ్ ఆఫ్ సెకండరీ స్కూల్ ఏర్పాటు చేసింది. నిర్దేశించిన రోజున ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్స్ ను అధికారులు ఇప్పటికే విడుదల చేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పిల్లలు ఎలాంటి ఒత్తిడికి గురవ్వకుండా పరీక్షలు రాసేలా టీచర్లు, తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని విద్యాశాఖ అధికారులు తెలియజేశారు.

పరీక్షల అనంతరం జవాబు పత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7 నుంచి 15 వరకు జరగనుంది. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంటుంది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఏపీలో 10వ తరగతి పరీక్షలు ఇప్పటికే మొదలయ్యాయి.



# మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఘనస్వాగతం



హనుమకొండ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సాగునీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, తదితరులతో హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాదుల ప్యాకేజీ 3 లో భాగంగా నూతనంగా నిర్మించిన పంపు హౌస్ మోటార్లను ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# ఆత్మకూరులో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డికి వినతి

## ఆత్మకూరు యూత్ కాంగ్రెస్ నాయకుల తులసిరాజ్ యాదవ్



ఆత్మకూర్ మార్చి 18 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివారెడ్డిని హైదరాబాదులోని తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడలకు పేరుగాంచిన క్రీడాకారులు అత్యధికంగా కలిగిన ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.

# పొలాల బాట లేక ఇబ్బందులు

## రైతులకు సాగునీరు అందించండి.

## సిపిఎం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్



**దేవరకద్ర ప్రతినిధి,మార్చి18(తీన్మార్ న్యూస్) :** పొలాల బాట లేక ఇబ్బందులు రైతులు పడుతున్నారని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ తెలిపారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామాన్ని మంగళవారం నాడు సందర్శించి మాట్లాడుతూ నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పడ్డ కొత్తపల్లికి జిపి భవనం ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు.వివిధ గ్రామంలో రైతులు వారి పంట పొలాలకు వెళ్లే బాట అస్తవ్యస్తంగా ఉండడంతో స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే చొరవ చూపించి బాటకు నిధులు కేటాయించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.కొత్తపల్లిలో ఉన్న కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందుతుందన్నారు.ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఇంకా వారం లోపల నీటిమట్టం తగ్గటం ఖాయమని గుర్తు చేశారు.పంటలు పూర్తిస్థాయిలో పండి రైతులకు మేలు జరగాలంటే దాదాపు నెల రోజులైన సాగునీటిని అందించాల్సి వస్తుందన్నారు.వారానికి ఒకసారి ఆరుతడిగా కాకుండా పుష్కలంగా నీటిని అందించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకున్న మూడు టీఎంసీల నీటిని కూడా మళ్లించి మేలు జరపాలని సూచించారు.లక్షలలో రూపాయలు వెచ్చించి పంటలు పండించుకునే రైతులకు భరోసా కల్పించేందుకు ఏ శాఖ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం విడ్డూరం అన్నారు.ఇరిగేషన్ అధికారులు ఏదో మొక్కుబడిగా పర్యవేక్షణ చేసి చేతులు దులుపుకోవడం సరికాదని గుర్తు చేశారు.ఇదిలా ఉంటే రెవిన్యూ శాఖ కానీ,వ్యవసాయ శాఖ గాని నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రభుత్వం నాలుగు టిఎంసిల నీటిని మళ్లించి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం తరపున విజ్ఞప్తి చేశారు. అనంతరం,లిఫ్ట్ కార్యాలయాన్ని సందర్శించిన ఏఈ వరప్రసాద్.. సిపిఎం సందర్శించిన గంట సేపటి తరువాత ఇరిగేషన్ ఏఈ లిఫ్ట్ కార్యాలయంను సందర్శించి వాగులోని నీటిని పరిశీలించారు.పంటపొలాలకు నీటిని వదిలి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకట్ రాములు,నాయకులు వెంకటేష్,చెన్నయ్య,కొత్తపల్లి గ్రామ రైతులు,యువకులు పాల్గొన్నారు.

# సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర

## జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలి.

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



దేవరకద్ర ప్రతినిధి,మార్చి18(తీన్మార్ న్యూస్) సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని,అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని,ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు.మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే దయాబెటిస్, బిపి,గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని,ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నిత్యం వ్యాయామం చేయడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వ్యాయామం చేయడానికి తీరికలేని పరిస్థితుల్లో కనీసం ఫోన్లో మాట్లాడేటప్పుడు అయినా వాకింగ్ చేయడం ఉత్తమమని సూచించారు. నిత్యం వాకింగ్ చేయడం, వ్యాయామం చేయడం వల్ల అనేక వ్యాధుల్ని దరిచేరనీయకుండా చేయవచ్చని అన్నారు. ఏదైనా వ్యాధిని ముందుగానే గుర్తించడం ఉత్తమం అని, అందులో భాగంగానే జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం మేలని అన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ వంటి కార్యక్రమాలతో ఉచితంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీటన్నిటిని అందరూ సద్వినియోగం చేసుకోవడమే, ప్రజల్లోకి కూడా తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి పి సీతారాం మాట్లాడుతూ ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికి ఎంతో ముఖ్యమని, మంచి జీవన శైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్య, వైద్యం అందించబడుతుందని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లోకి కి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమాజంలో ఉన్న సమస్యల్ని పత్రికల్లో రాయడం ద్వారానే ఉన్నతాధికారులకు విషయాలు తెలుస్తాయని, తద్వారా అవి పరిష్కారం అవుతాయని తెలిపారు. కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టి యు డబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు పైగా అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడమే కాకుండా, వైద్య పరంగా కూడా సహకారం అందించినట్లు చెప్పారు. జిల్లా వైద్యశాఖ అధికారులు కూడా సహాయం కోరిన వెంటనే ఆ సమయంలో స్పందించి జర్నలిస్టులకు ఇంటికి వచ్చి మరి సహాయం చేశారని తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఆపద వచ్చినా ఆర్థికంగానే కాకుండా అండగా కూడా ఉంటుందని అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ వైద్యరంగంపై ప్రత్యేక చొరవ తీసుకొని అనేక కార్యక్రమాలుచేపడుతున్నారన్నారు. నిత్యం ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జిల్లా వైద్యశాఖను బలోపేతం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో భారీగా ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న పరీక్షలు ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకుంటే 10.వెలు ఖర్చు అవుతుందని, కాబట్టి ఇప్పుడు ఇక్కడ ఉచితంగా వచ్చిన ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని భావించి, వనపర్తి జిల్లాలో దాదాపు 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుగాపనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మంచి ఆరోగ్యంతో జర్నలిస్టులు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిందెలతో రోడ్డుపై నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు



దేవరకద్ర ప్రతినిధి,మార్చి18(తీన్మార్ న్యూస్) వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూర్ గ్రామంలోని రైల్వే ట్రాక్ ప్రక్కన న్యూ కాలనీలో నీటి తీవ్రత చాలా కాలం నుండి ఉన్నదని, ప్రభుత్వాలు మారిన సర్పంచులు మారిన న్యూ కాలనీవాసుల నీటి సమస్య మాత్రం పరిష్కారం దొరకడం లేదని కాలనీవాసులు కోరుతున్నారు.215 ఇండ్లకు దాదాపుగా 800 నుండి 900 మంది జనాభా గల కాలనీలో 20 కేఎల్ ట్యాంకర్ వాటర్ సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ముందే ఇది ఎండాకాలం మనుషులకు, పశువులకు నీళ్లు అందక జనాలు హరిగోశ పడుతున్నారు.నీళ్ల కోసం బిందెలు పట్టుకొని మహిళ దూరం నడిచి వెళ్లి రైల్వే ట్రాక్ దాటిపోయి నీళ్లు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ట్రాక్ దాటే క్రమంలో ఎక్స్ప్రెస్లు చాలా వస్తువు పోతుంటాయి.బిందెలెత్తుకొని దాటడానికి ప్రమాదం పొంచి ఉందని కోరారు.గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ను అడగగా మిషన్ భగీరథ వాటర్ చిట్ట చివరన ఉండడంవల్ల నీరు అందలేక పోతుందని అంటున్నారని తెలిపారు.గ్రామపంచాయతీ మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.కానీ చిట్టచివరణ వాటర్ ట్యాంకు ఉన్నందున మిషన్ భగీరథ వాటర్ గ్రామపంచాయతీ మోటార్ల వాటర్ రెండూ కలిసి పోతున్నాయి.లోడు ఎక్కువ గా మోటార్లపై పడడంతో మోటార్లు కాలిపోయి స్టాటర్లు కాలిపోతే గ్రామపంచాయతీ తరపున సెక్రెటరీ వాటి రిపేర్ చేయించారని కోరారు.దీనిపైన స్పందించి పై అధికారులకు తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ కు ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతి వినతి పత్రం అందించారు.ఫ్రెండ్స్ యువజన సంఘం తరపున ప్రభుత్వం యంత్రానికి విజ్ఞప్తి చేయడం ఏమనగా రైల్వే ట్రాక్ న్యూ కాలనీలో 20 కేఎల్ వాటర్ ట్యాంక్ సరిపోవడం లేదు 800 నుండి900 ఉన్న జనాభాకు కనీసం 100 కేఎల్ వాటర్ ట్యాంకును నిర్మించాలని కోరుతున్నాము దీనిపైన మిషన్ భగీరథ డీఈ స్పందించాలని ఆరోపించారు. లేదంటే మహిళలను బిందెలతో తీసుకెళ్లి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాము వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు కన్వీనర్ సుంకాల కుర్మన్న,లీగల్ అడ్వైజర్ చెట్టు కింది కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్ మురళి, ఆశన్న, డీలర్ కొండన్న, భాస్కర్,గుడిబండ్లరాములు, సురేష్, మొగిలన్న, విజయ్, వెంకటన్న, మహేష్, మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష



వరంగల్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): సిఈఓ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నియోజక వర్గాల వారీగా ఎలక్టోరల్ డ్రాఫ్ట్ మొత్తం ఓటర్లు 771139, కాగా అందులో ఆడిషన్స్ 3777 డెలిశాన్స్ 2092 ఉన్నాయని ఫైనల్ ఎలెక్టోరల్ ఓటర్లు 772824 ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ అనేది నిరంతర ప్రక్రియ అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ప్రస్తుతమున్న ఓటరు జాబితాలో ప్రతిపాదిత పేరును చేర్చడం మరియు తొలగించడం కొరకు అభ్యంతరాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచి నట్లయితే వారిని పేరును ఓటరు లిస్ట్ నుండి తొలగించడం జరుగుతుందని వారు అన్నారు. పొలిటికల్ పార్టీల ప్రతినిధుల ఈ సందర్భంగా వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కి తెలియజేయడమైనది. ఓటరు కుటుంబ సభ్యులు ఇంటి కోడలు కావచ్చు, లేదా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు వారి కుటుంబ సభ్యుల బూతులలోని వారి ఓటును కలిగి ఉండాలని ప్రస్తుతం అలా జరగకుండా వేర్వేరు బూతులలో వారి పేర్లు నమోదు అవుతున్నాయని ఇట్టి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని కుటుంబ సభ్యుల ఓట్లు ఒకే పోలింగ్ బూతులు ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఎలక్షన్ డి. టి రంజిత్, కాంగ్రెస్ నుండి ఈవి శ్రీనివాసరావు, బిజెపి నుండి హరి శంకర్, టిడిపి నుండి కె శ్యామ్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫిరోజోల్లా, బీఎస్పీ నుండి జె అనిల్ కుమార్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణం వద్ద తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్డిఓ మేన శ్రీను, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పోడు వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**విద్యార్థులకు ప్రకృతి పట్ల అవగాహన కల్పించాలి**

**జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో నీటి గుంతల త్రవ్వాలి**

**ప్రజలకు ఉపయోగపడే మొక్కలనే నాటాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసే రైతులకు నీటి సౌకర్యం కొరకు విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోడు వ్యవసాయంకు విద్యుదీకరణ, ఉపాధి హామీ పనుల పురోగతి, త్రాగునీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు త్రవ్వకాలు, మీసేవ దరఖాస్తులు, ధరణి మరియు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి వీలుగా నీటి వసతి కల్పించుటకు గాను వ్యవసాయ భూములకు విద్యుదీకరణ కు అవసరమైన లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో తగిన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఎక్కడ అయితే విద్యుత్తు లైన్లు అవసరమో పంచాయతీ సెక్రటరీ గుర్తించి, విద్యుత్ లైన్ల మంజూరుకు అవసరమైన పత్రాలు మరియు గ్రామసభ ఆమోదంతో అటవీశాఖ అధికారులకు తెలపడం ద్వారా విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు సాధ్యం కానీ ప్రదేశాలలో అటవీ శాఖ అధికారుల ఆమోదంతో బావులు త్రవ్వి సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా పోడు సాగుకు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోడు భూములలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గాను విద్యుత్ లైన్ లో ఏర్పాటు సహకరించాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని మండల అటవీ శాఖ రేంజర్లు అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించి నివేదికలు అందించటం ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్ (నీటి గుంటలు) త్రవ్వకాల కోసం రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో బోర్ ద్వారా సాగు చేసే రైతులు వివరాలు రేపటిలోగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు. జల శక్తి అభియాన్ లో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రతి కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రోడ్డు ప్రక్కన ప్రాంతాలు గుర్తించి ఇంకుడు గుంతలు ఎన్ని నిర్మాణం చేపట్టవచ్చు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టేలా పంచాయతీ సెక్రటరీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఘనంగా నిర్వహించేటువంటి బతుకమ్మ పండుగలో పూజకు ఉపయోగించే తంగేడు పువ్వు జిల్లాలో ఎక్కడా కనపడటం లేదని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో ఇప్ప, కరక్కాయ, చింత, విష ముష్టి, కుంకుడు, తంగేడు వంటి మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు పెంచడానికి వీలుగా గింజల సేకరణ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గింజల సేకరణలో అత్యధికంగా గ్రామస్థాయిలో 1000, మండల స్థాయిలో 5000 మరియు జిల్లాస్థాయిలో 50,000 బహుమతిగా ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పాఠశాలల నుండి ప్రకృతి మరియు పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మునగ సాగు, అజోల్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం మరియు వెదురు సాగుపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు రైతులు తమకు ఈ పంటల గురించి ఎవరూ చెప్పలేదని, అవగాహన కల్పించలేదని దృష్టికి వచ్చిందని, వ్యవసాయ అధికారులు పద్ధతి మార్చుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.



జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఓటర్ మార్పులు, చేర్పులు మరియు నూతన ఓటర్ దరఖాస్తులు, మీసేవ కేంద్రాలలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ మరియు ధరణి పెండింగ్ దరఖాస్తులు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉన్న పెండింగ్ ధరణి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీటి అందేలా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మిషన్ భగీరథ నలిని, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 41422 దరఖాస్తులు రాగా అందులో 14,899 క్రమబద్ధీకరణకు మంజూరు చేయడం జరిగిందని, ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు 26 ఆగస్టు 2020 కు ముందు దరకాస్తూ చేసుకొన్న వారు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్చి 31లోగా 25 శాతం రిబెట్ తో ఫీజులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. అవసరమైన చోట అదనపు లాగిన్ల ద్వారా అధికారులు సమన్వయంతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగు విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అలింకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న (66) మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను వారికి అందించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది, ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత గడువు మార్చి 31నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని సీతారాంపురంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మితమవుతున్న పౌల్ట్రీ ఫార్మ్ మదర్ యూనిట్, డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని గురించి అధికారులను, సంబంధిత రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. దుర్గం పేట గ్రామంలో ఈజీఎస్ కింద నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. స్థానికులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెరలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోషణ ట్రాకర్ అప్లికేషన్ ఎంట్రీ స్టేటస్ రిపోర్ట్స్ పైన రివ్యూ

**విధులు నిర్లక్షం చేసే టీచర్ ని సూపర్వైజర్స్ ఫాలోప్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




ములుగు జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ విడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆధ్వర్యంలో డబ్ల్యూసీడి ఎస్సి డిపార్ట్మెంట్లోన్న అన్ని ప్రాజెక్టల సీడీపీఓ, సుపర్వైజర్స్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ కి పోషణ ట్రాకర్ అప్లికేషన్ ఎంట్రీ స్టేటస్ రిపోర్ట్స్ పైన రివ్యూ మీటింగ్ జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా పోషణ ట్రాకర్ ఎంట్రీ స్టేటస్ లో తక్కువగా ఉండటం వాళ్ళ డిపార్ట్మెంట్ అందరికి కొన్ని ఆదేశాలు జారీచేయడం జరిగింది.

1. విధులు నిర్లక్షం చేసే టీచర్ ని వాళ్ళ సెక్టార్ సుపర్వైజర్స్ తప్పకుండా రోజు ఫాలోప్ చెయాలి.
2. అటెండెన్స్ వేయకుండా అంగన్వాడీ సెంటర్ ఓపెన్ చేసినవాళ్ళని తప్పకుండా పోషణ ట్రాకర్ లో కూడా ఇతరుల సహాయం తీసుకొని ఐనా అటెండెన్స్ వేయగలరు.
3. పోషణ ట్రాకర్ లో ట్రచర్స్ చేసే రిపోర్ట్స్ స్టేటస్ ని బట్టి బడ్జెట్ ఆలోకేషన్ అవుతుంది.
4. అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్స్ లేని సెంటర్ లో లబ్ధిదారులకు THR అందేలాగా ప్రాజెక్ట్ సీడీపీఓ మరియు సెక్టార్ లు సుపర్వైజర్స్ పర్యవేక్షణ చేయాలి.
5. ప్రతి ప్రాజెక్ట్ లో సెక్టార్వారీగా మీటింగ్ కండక్ట్ చేసి మీటింగ్ మినిట్స్ మరియు అటెండెన్స్ ని DWO ఆఫీస్ లో సబ్మిట్ చెయాలి.
6. ప్రతి ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ప్రోగ్రెస్ రిపోర్ట్ ని DWO కలెక్టరేట్ కి సబ్మిట్ చెయాలి.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డిడబ్ల్యూఓ శిరీష, సిడి పి ఓ లు, సుపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం



**బీసీల బిల్లు రాష్ట్రానికే కాదు**

**ఈ దేశానికి ఆదర్శం**

**కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ**

**ఆధ్వర్యంలో సంబరాలు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**చిత్రపటానికి పాలాభిషేకం**

**సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18 (తీన్మార్ న్యూస్): మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరియు జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులఘనన నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం చేసుకున్న సందర్భంగా ఘనంగా సంబరాలు నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ల్, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అనంతరం వారు మాట్లాడుతూ బీసీల బిల్లు రాష్ట్రానికి కాదు ఈ దేశానికి ఆదర్శం అంటూ, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విప్లమాత్మక ఆడుగన్నారు. తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. కులఘనన ద్వారానే బీసీలు అనగారిన వర్గాలు తమ హక్కులు పొందగలరని తెలంగాణ బిసి ప్రజలకు ఇంతటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, ఉప సంఘం చైర్మన్ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డికి, అదేవిధంగా క్యాబినెట్ మంత్రులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్**

**అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలన్నారు, జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్ఆర్ఈజీఎస్) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీ ఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**అంగన్వాడీ కేంద్రం పర్యవేక్షణ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీలోని ఎంపీపీఎస్ పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ, ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. అదే విధంగా పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యా బోధనలు, రైమ్స్ ను కలెక్టర్ ఆలకించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లే అవుట్ క్రమబద్ధీకరణ సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్స్ తో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎస్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ కొరకు ఎదురు చూస్తున్నారని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు. ఈ సందర్భంగా లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

**ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం**

**మండల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా**



కన్నాయిగూడెం, మార్చి 18 (తీన్మార్ న్యూస్): మార్చి 2025 నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది. దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు రూ 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా అన్నారు. యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత ఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా,రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది. నిరుద్యోగిత రేటును తగ్గించండి, స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి, సామాజిక- ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి. ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి అని అన్నారు. కావున, కన్నాయిగూడెం మండలంలోని యువతి- యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి-యువకులకు తెలియచేయాలని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి. అప్సర్ పాషా అన్నారు.

# మానభంగం కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): 2019 సంవత్సరం జనవరి 19 వ తారీకున అడవి ముత్తారం మండలం మహబూబ్ పల్లి గ్రామములో వివాహిత మహిళ తన భర్త పనిమీద వరంగల్ కు పోగా ఆమె ఒంటరిగా తన ఇంట్లో నిద్ర పోతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయములో అదే గ్రామస్తుడు అయిన అర్నేని నరేష్ %ం/శీ% మాంతయ్య అన తను ఆమె ఇంట్లోకి ప్రవేశించి నిద్రపోతున్న మహిళను బలవంతంగా మానభంగం చేసినాడు. ఆమె అరువగా అరుపులు విని ఆమె అత్తామామలు, మరిది రాగా వారి రాకను గమనించి నిందితుడు పారిపోయినాడు ఆమె భర్త వచ్చిన తర్వాత జరిగిన విషయం చెప్పి అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి SI వెంకటేశ్వర్ రావు నిందితుని పై మానబంగం కేసు నమోదు చేసినారు తదుపరి అప్పటి కాటారం సీ ఐ ఎడ్ల మహేష్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినారు. తర్వాత సరిమైన సాక్షాదారాలతో నిందితునిపై చార్జిట్ ఫైల్ చేసినారు, కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ గారు వాదనలు వినిపించి నారు, కోర్టు లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఏ ఎస్ ఐ ఆధ్వర్యంలో కోర్టుడ్యూటీ ఆఫీసర్స్ కె. రమేష్ పీ ఎస్ అడవిముత్తారం మరియలు కె వినోద్ పీ ఎస్ పలిమెల లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా వాదనలు విన్న జిల్లా ప్రదాన న్యాయమూర్తి నారాయణబాబు నిందితునిపై నేరం రుజువు అయినందున నిందితుడు కి 10 సంవత్సరాల ఆరు నెలలు కారాగార శిక్ష మరియు 1500 రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన ప్రస్తుత కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి, ప్రస్తుత కాటారం సీ ఐ నాగార్జునరావు, ప్రస్తుత అడవిముత్తారం ఎస్ ఐ మహేందర్ కుమార్ మరియు అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్లి ఎస్ పీ కిరణ్ ఖరే అభినందించారు.

# చదువుకోవడానికి భయపడనవసరం లేదు

**ఇష్టంతో కష్టపడి చదవాలి**


**ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకం**

**మంచి ఫలితాలు సాధించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఏటూరు నాగారం, మార్చి 18 (తీన్మార్ న్యూస్): విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి భయపడవద్దని, ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఆకుల వారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సుఖ జీవితం పొందాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చదువులో రాణిస్తామో రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని అన్నారు. ప్రతిభ కనబరిస్తే అన్ని రంగాలలో రాణించవచ్చు. పలు అవకాశాలను యు-వత సద్వినియోగం చేసుకోవాలి. యువతి యువకులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరిస్తే అన్ని రంగాల్లో రాణించవచ్చని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025- 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవిహహాత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. అర్హత ఉండి పేదవారైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అర్హత ఉండి పేదవారైన అందరికీ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మొదటి విడత ఆరులకు నిధులను కేటాయించిందని, 5 లక్షల లోపు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి నమూనా ఇంటిని ప్రతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించామని అన్నారు. మొదటి విడత పనులు చేపట్టిన లబ్ధిదారులకు పునాది పనులు పూర్తయిన అనంతరం లక్ష రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పిల్లర్లు వేసి స్లాబ్ వేసిన అనంతరం మూడు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్ని పనులు పూర్తయిన అనంతరం మరో లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా పేదలకు ఉన్న ఇండ్ల స్థలాల వివరాలను సేకరించడం జరిగిందని, ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు మొదటి విడతలో ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. స్థలం ఉండి ఇండ్లు మంజూరు కానీ లబ్ధిదారులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో ను కలిసి వివరించాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు కాని వారికి మొదటి విడతలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



**సీడీపీవో శ్రీమతి ఈపీ ప్రేమలత**

ములుగు జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా. బి. రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐసీడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ ఈపీ ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గారు మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రిసోర్స్ పర్సన్ గా కె. జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హెచ్ ఐ వీ/ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ ఐ వీ వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా. ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.

# ఓయూలో ఆంక్షలు ఎత్తివేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి**



హనుమకొండ (కేయూ), మార్చి 18 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళనలను నిషేధిస్తూ విడుదల చేసిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని, విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభు త్వం చేస్తోందని, కక్షపూరిత రాజకీయ పాలన మానుకో వాలని. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభు త్వం పోలీసులను అడ్డుపెట్టుకొని నిర్బంధం చే స్తోందని ఆవేదన వ్యక్తం, ఇప్పటికైనా అధికారులు జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని, విద్యా ర్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని, ఓయులో ఆందోళనలో వద్దనే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆలింకో పరికరాల పంపిణి సద్వినియోగపరుచుకోవాలి

**విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు అనగా 18.03.2025 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. అలిటంకో కంపెనీ దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేయడం ద్వార దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు మరియు ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా మరియు పంపిణీని ప్రోత్సహించడం, ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడం ద్వారా దివ్యాంగులకు సాధ్యమైనంతవరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది. మహబూబాబాద్ జిల్లాలో, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపు ను తేది. 24.08.2024 రోజున నిర్వహించడం జరిగింది. మొత్తం 115 CwSN పిల్లలు హాజరు కాగా అందులో 94 CwSN విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపిక కావటం జరిగింది. ఈ యొక్క ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 CwSN పిల్లలకు మొత్తం 202 పరికరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర & కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో & అంకితభావంతో పనిచేయాలని ఐఇఆర్పిలను, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పిలను,స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను ఉపయోగించుకుంటూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఐఆర్పిల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు ఫిజియోథెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు. జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈరోజు పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పిలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిను పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా వారి యొక్క విద్యా సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇన్చార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.



## నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

**నేను సీనియర్‌ని.. నాకు ఎలా మాట్లాడాలో తెలుసు : దానం నాగేందర్**



**హైదరాబాద్,మార్చి18 :** తాను సీనియర్ ఎమ్మెల్యేని, తనకి ఏం మాట్లాడాలో తెలుసని అన్నారు. ఏం మాట్లాడాలో తనకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అనేక సందర్భాల్లో క్యాంపు ఆఫీస్‌కు స్థలం కావాలని విజ్ఞప్తి చేశానని.. తన విజ్ఞప్తి పక్కన పెట్టి వేరే వేరే ఆఫీస్‌కు శంకుస్థాపన చేశారని అన్నారు. అందుకే శిలాఫలకం కూలగొట్టిన్నట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉ ందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిపై చేయలేకపోయారు. సబ్ స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో, తహశీల్దార్, డీసీకి విషయాన్ని తెలియజేశాను. అయినప్పటికీ యాక్షన్ తీసుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను.. ఇది నా బాధ్యత' అని ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడించారు.

## మంత్రి పదవి రేసులో నేను ఉన్నా : ఎమ్మెల్యే బాలు నాయక్



**హైదరాబాద్,మార్చి 18 :** మంత్రి పదవిపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నోరు విప్పారు. తాను కూడా మంత్రి పదవికి పోటీలో ఉన్నానని బాలు నాయక్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో బాలు నాయక్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఇప్పటి వరకు తమ సామాజిక వర్గానికి చోటు లభించలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కేబినెట్‌లో మా వాళ్లు లేరు అనే అసంతృప్తితో తమ సామాజికవర్గం వారు ఉన్నారన్నారు. కేసీఆర్ హయంలో మా సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం లభించిందని అన్నారు. తమ సామాజిక వర్గానికి కేసీఆర్ ఎక్కడా అన్యాయం చేయలేదు.. అయినా కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు ఓట్లు వేశారు అని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. అధిష్టానం, సీఎం రేవంత్ మంత్రి పదవి విషయంలో సానుకూలంగా ఉన్నారని,మా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నేను కూడా పోటీలో ఉన్నా. నాకు డిప్యూటీ స్పీకర్, మావాళ్లకు ఇంకో ఏదో పదవి ఇస్తే కాదు.. కేబినెట్‌లో బెర్త్ కావాలని డిమాండ్ ఉంది. మైదాన ప్రాంతాలకు చెందిన ఏ గిరిజన నాయకుడికి కూడా మంత్రి పదవి దక్కలేదు అని బాలు నాయక్ తెలిపారు.

## మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

**కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్**

**హైదరాబాద్,మార్చి18 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్షల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీ-ఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉ న్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారం

**హబీబ్‌నగర్ కానిస్టేబుల్ కిరణ్ గౌడ్‌పై కేసు**

**హైదరాబాద్,మార్చి18 :** నిజ జీవితంలో ఓ కానిస్టేబుల్ బెట్టింగ్ యాప్స్ కారణంగా ఇబ్బందుల్లో పడ్డాడు. ఇప్పుడు ఉద్యోగం కూడా పోయే పరిస్థితి వచ్చింది. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అది కూడా యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతటితో ఆగకుండా టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ టిప్స్ కూడా చెప్పటం మొదలెట్టాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసింది. కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్స్‌ఫ్లూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు- బయటపెడుతూ ఉ న్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

**చర్చల లేని రోజే కెసిఆర్ వచ్చి వెళతారు**

**మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు**

**దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు**



**వరంగల్,మార్చి18 :** గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉ న్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3 లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమీషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్షయం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంటే ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్షయమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిప్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మార్చి19 న దేవాదుల రావాలనుకున్నాం కానీ..బడ్జెట్ ఉండటంతో ఇవాళే వచ్చామన్నారు. హనుమకొండ జిల్లా దేవన్నపేట దగ్గర దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ ను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ఇతర ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం



**నాటి నుంచి నేటి వరకు మారని కాంగ్రెస్ తీరు**

**బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,మార్చి18 :** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్‌ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటు న్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

**ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం**

**ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,మార్చి 18 :** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్భందించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

## సుధీర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు



**హైదరాబాద్,మార్చి 18 :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్స్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

# పటిష్టంగా ఢిల్లీ బౌలింగ్ లైనప్

## ఈ సీజన్ లో టైటిల్ పై ఢిల్లీ ఆశలు




ఐపీఎల్ లో ప్రారంభంనుంచి ఆడుతున్న కొన్ని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఆరంభంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ గా బరిలోకి దిగి, మధ్యలో క్యాపిటల్స్ గా పేరు మార్చుకుంది. పేరు మారినా, జట్టు రాత మారలేదు. 17 ఏళ్ల ప్రస్థానంలో ఢిల్లీ కేవలం ఒక్కసారి మాత్రమే ఫైనల్స్ కు చేరింది. 2020 సీజన్లో ఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. ఇక ఈ ఏడాది మరింత చాలెంజింగ్ గా ఆ జట్టుకు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. విధ్వంసక ప్లేయర్ రిషభ్ పంత్, అటు కెప్టెన్సీ నుంచి , ఇటు జట్టు నుంచి వైదొలిగాడు. అతని స్థానంలో స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను కెప్టెన్ గా నియమించింది. అయితే అంతగా అనుభవం లేని అక్షర్ ఈ సీజన్ లో ఎలా నెట్టుకొస్తాడో చూడాలి. అయితే అతనికి డిప్యూటీగా బాగా అనుభవం ఉన్న సౌతాఫ్రికా మాజీ ఫాఫ్ డుప్లెసిస్ ఉండటం ప్లస్ పాయింట్. అనాదిగా ఢిల్లీ బ్యాటింగ్ కు పెట్టింది పేరు. ఆస్ట్రేలియన్ యువ ఓపెనర్ జాక్ ఫ్రేసర్ మెక్ గర్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ లతో బలంగా ఉంది. కన్సిస్టెన్సీకి వీరు చిరునామాగా ఉంటారు. అయితే అనుభవం లేని మిడిలార్డర్ ఢిల్లీకి బలహీనతగా మారింది. అభిషేక్ పోరెల్, అశుతోష్ శర్మలతోపాటు అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్ తదితరులు ఉన్నా, తొలి ఇద్దరు అంతగా ప్రూవ్ చేసుకోలేదు. అయితే వారి టాలెంట్ పై ఎలాంటి సందేహం లేదు. అక్షర్, స్టబ్స్ బ్యాటింగ్ లోనూ అదరగొడుతుండటం ప్లస్ పాయింట్. వెటరన్ కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉన్నాడు. డొమెస్టిక్ లో అద్భుత ఫామ్ ను చాటుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలగడం మైనస్ పాయింట్. అతని స్థానంలో మరెవరినైనా ఎంపిక చేస్తుందో చూడాలి. ఈ సీజన్ లో ఢిల్లీ తమ బౌలింగ్ లైనప్ ను బలంగా మార్చింది. ఆసీస్ స్పీడ్ స్టర్ మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముఖేశ్ కుమార్, నటరాజన్, మోహిత్ శర్మలతో చాలా పటిష్టంగా ఉంది. బౌలింగ్ లో అందరూ నిరూపించుకున్నావారే. మొత్తం మీద ఈ జట్టును అక్షర్ ఈ సీజన్ లో ఎలా నడిపిస్తాడో చూడాలి. ఇక అందరూ అనుకున్నట్లుగా కెప్టెన్ గా కాకపోవడం రాహుల్ మైనస్ పాయింట్. అది తన ఆటపై ప్రభావం చూపించకుండా తను జాగ్రత్త పడాలి. అలాగే తన స్వార్థం కోసం కాకుండా, జట్టు ప్రయోజనల కోసం ఆడాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

డీసీ ప్లేయింగ్ లెవన్ (అంచనా): జేక్ ఫ్రేజర్–మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ, టి. నటరాజన్, అశుతోష్ శర్మ, కరుణ్ నాయర్.

## ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

### వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం



క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.

## రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడు

### ఆర్‌సీబీ భవిష్యత్తు అతనే.. పటీదార్‌పై కోహ్లీ ప్రశంసల జల్లు




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నయా సారథి రజత్ పటీదార్‌పై ఆ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడని కొనియాడాడు. ఆర్‌సీబీ భవిష్యత్తు అతనేనని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ఆర్‌సీబీ.. తమ నూతన సారథిగా యువ ప్లేయర్ అయిన రజత్ పటీదార్‌ను నియమించిన విషయం తెలిసిందే.అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ సోమవారం.. చిన్నస్వామి స్టేడియంలో అన్‌బాక్స్ ఈవెంట్ నిర్వహించింది. అప్‌కమింగ్ సీజన్‌తో పాటు టీమ్ కాంబినేషన్ గురించి కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ క్రమంలోనే రజత్ పటీదార్‌ను కొనియాడుతూ.. అతనికి మద్దతుగా నిలవాలని ఫ్యాన్స్‌ను కోరాడు. 'రజత్ పాటిదార్ ఓ అద్భుతమైన ఆటగాడు. అతనిపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. ఆర్‌సీబీని విజయవంతంగా నడిపించడమే కాకుండా అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ఉంది. ఈ ఫ్రాంచైజీ అతనిపై పెట్టుకున్న ఆశల్ని అతను తప్పక నెరవేరుస్తాడనే నమ్మకం ఉంది. తప్పకుండా ఆర్‌సీబీని గెలుపు బాటలో నడిపిస్తాడు. సారథిగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, ప్రతిభ అతనిలో ఉన్నాయి.'అని విరాట్ కోహ్లీ తెలిపాడు.ఐపీఎల్ 2021లో ఆర్‌సీబీ తరఫున అరంగేట్రం చేసిన రజత్ పటీదార్.. 4 మ్యాచ్‌లు ఆడి 71 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ పేలవ ప్రదర్శనతో ఆర్‌సీబీ తర్వాతి సీజన్‌కే అతన్ని వేలంలోకి వదిలేసింది. ఐపీఎల్ 2022 వేలంలో అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దాంతో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే ఐపీఎల్ 2022 సీజన్ ముంగిట ఆర్‌సీబీ తీసుకున్న అనామక ప్లేయర్ లవ్‌నీత్ సిసోడియా గాయపడటంతో అతని స్థానంలో అనూహ్యంగా రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేయడంతో అతనికి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ తుది జట్టులో చోటిచ్చింది. రూ. 20 లక్షల కనీస ధరతోనే జట్టులోకి వచ్చిన అతను ఆ సీజన్‌లో 8 మ్యాచ్‌ల్లో 55.50 సగటుతో 333 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం సాధించాడు. అది కూడా లక్నో సూపర్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ మ్యాచ్‌లో 54 బంతుల్లో 112 పరుగులతో అజేయంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో సెంచరీ చేసిన తొలి అనామక ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ పటీదార్ తలరాతను మార్చేసింది. కానీ గాయం కారణంగా తర్వాతి ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతనిపై నమ్మకం ఉంచిన ఆర్‌సీబీ అండగా నిలిచింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన అతను 15 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఆర్‌సీబీ అతన్ని రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. గత సీజన్ వరకు జట్టును నడిపించిన ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేయడంతో తమ సారథిగా రజత్ పటీదార్‌ను నియమించింది. గాయపడిన ఆటగాడికి రిప్లేస్‌మెంట్‌గా రూ. 20 లక్షల కనీస ధరతో జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్.. మెరుగైన ప్రదర్శనతో రూ. 11 కోట్ల ధరను అందుకోవడంతో పాటు ఇప్పుడు ఏకంగా ఆర్‌సీబీ సింహాసనంపైనే కూర్చున్నాడు.




## రేపు ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో బోర్డు సమావేశం

ఐపీఎల్ వారంలోకి వచ్చేశాం. ఈనెల 22 నుంచి మెగాటోర్నీ ప్రారంభం కాబోతోంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఐపీఎల్ 2025 అధికారికంగా ప్రారంభం కాబోతోంది. అయితే అంతకన్నా ముందే ఈనెల 20న అన్ని జట్ల కెప్టెన్లతో సమావేశాన్ని బీసీసీఐ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం బోర్డు హెడ్ క్వార్టర్ అయిన ముంబైలో జరుగుతుంది. క్రికెట్ సెంటర్లో నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలి గంటలో ఈ సీజన్ లోని మార్పులు గురించి, ఆ తర్వాత స్పాన్సర్లకు సంబంధించిన కార్యక్రమాలు, ఆ తర్వాత కెప్టెన్లతో ఫొటో షూట్ నిర్వహించనున్నారు. ఇక ఈ టోర్నీలో ఇప్పటికే అన్ని జట్ల కెప్టెన్ల ప్రకటన కూడా పూర్తయ్యింది. చెన్న సూపర్ కింగ్స్ ( కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (రజత్ పాటిదార్), సన్ రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్), కోల్ కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే), లక్నో సూపర్ జెయింట్స్ (రిషభ్ పంత్), ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్), పంజాబ్ కింగ్స్ (కెప్టెన్ శ్రేయస్ అయ్యర్) ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ గతంలోనే ప్రకటించారు. ఈసారి 74 మ్యాచ్ లను ఆడనున్నారు. అందులో 12 డబుల్ హెడర్లు అంటే ఒకేరోజు రెండు మ్యాచ్ లు ఉండనున్నాయి. తొలి డబుల్ హెడర్ ఆదివారం జరుగుతుంది. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్, రాజస్థాన్ మధ్య మ.3.30 గం.లకు మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత సా.7.30 గం.లకు చెన్నైతో ముంబై తలపడనుంది. ఆ తర్వాత వైజాగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ , మార్చి 25న అహ్మదాబాద్ లో గుజరాత్ తో పంజాబ్ ఆడనుంది. లీగ్ దశ ముగిశాక, ఫైనల్ కి వెళ్లే జట్లను నిర్ణయించే క్వాలిఫయర్–1, ఎలిమినేటర్ మ్యాచ్ లను ఈసారి హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో నిర్వహిస్తున్నారు. మే20న క్వాలిఫయర్–1, తర్వాతిరోజు ఎలిమినేటర్ మ్యాచ్ లను నిర్వహిస్తారు. 23న కోల్ కతాలో క్వాలిఫయర్ –2ను నిర్వహిస్తారు. మే25న కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. చెన్నై, ముంబై చెరో ఐదు ట్రోఫీలతో లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి. గతేడాది కప్పును కోల్ కతా నైట్ రైడర్స్ గెలుపొందింది. ఫైనల్లో సన్ రైజర్స్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక 2016లో చివరిసారి కప్పు గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో రెండుసార్లు తుదిమెట్టుపై బోల్తా పడింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్పు సాధించాలని పట్టుదలగా ఉంది. ఈసారి బ్యాటింగ్ ను మరింత బలంగా మార్చడంతోపాటు, బౌలింగ్ నూ పటిష్ట పరిచింది.

## రోహిత్ శర్మకు నీతా అంబానీ లగ్జరీ కారు గిఫ్ట్!



నీతా అంబానీ.. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అలానే ఓవైపు రిలయన్స్ ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటూనే.. మరోవైపు ఫ్రాంఛైజీ క్రికెట్ వ్యవహారాలూ చూసుకుంటుంటారు. అలానే పలు సందర్భాల్లో టీమిండియా అపురూప విజయాలను సాధించినప్పుడు, ఆటగాళ్లను అభినందించడంతో పాటు వారికి సత్కారాలు కూడా చేస్తుంటారు. అయితే తాజాగా ఆమె.. భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత ఖరీదైన బుగాటీ కారును బహుమతిగా ఇచ్చినట్లు నెట్టింట్లో ఫొటోలు వైరల్ గా మారాయి.నీతా అంబానీ.. రోహిత్ కు కారు గిఫ్ట్ గా ఇచ్చినట్లు ఫొటోలు చక్కర్లు కొట్టడంతో, క్రికెట్ అభిమానులు ఆ ఫొటోలను మరింత షేర్ చేశారు. కానీ వాస్తవంగా ఆ వార్తలో నిజం లేదని తెలిసింది. ఆ ఫొటోలు పూర్తిగా ఏఐ సాయంతో రూపొందించినవని అని స్పష్టంగా తెలుస్తోంది. ఆ ఫొటోల్లో ఉన్న ముఖాలను చూస్తే అవి ఫేక్ అని అర్థమైపోతుంది. పైగా నీతా అంబానీ ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చినట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎటువంటి అధికార ప్రకటన రాలేదు. కాగా, ఈ మధ్య కాలంలో ఏఐ జనరేటెడ్ టూల్స్ ఫ్రీగా భారీగా అందుబాటులోకి రావడంతో.. ఇలాంటి మాయ ఫొటోలు ఎక్కువగా నెట్టింట్లో దర్శనమిస్తున్నాయి. ఇకపోతే.. నీతా అంబానీ యజమానిగా వ్యవహరిస్తోన్న ఐపీఎల్ ముంబయి ఇండియన్స్ టీమ్ కు రోహిత్ శర్మ కెప్టెన్ గా కొంతకాలం ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మాత్రం ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ లవర్స్ ఫేస్‌బుక్ పేజీ నుంచి ఈ ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకొచ్చాయి.

## పాక్ క్రికెట్ గ్రాఫ్ పడిపోతుంది

### ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది

### పీసీబీకి ఇంజమామ్ ఉల్ హక్ వార్నింగ్

దాదాపు అన్ని విభాగాల్లోనూ మార్పులు చేసినా పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌కు నిరాశే ఎదురవుతోంది. కెప్టెన్సీ, కోచింగ్, సెలక్షన్ కమిటీ, అడ్మినిస్ట్రేషన్ వంటి విభాగాల్లో గత రెండేళ్లుగా మార్పులు చేస్తోంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అయినా ఫలితాలు అనుకూలంగా రావడం లేదు. ఈ పరిస్థితిపై పీసీబీకి పాక్? మాజీ క్రికెటర్? ఇంజమామ్? ఉల్? హక్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ సమస్యకు త్వరలో పరిష్కారం ఆలోచించకపోతే దేశ క్రికెట్ గ్రాఫ్ మరింత దిగజారిపోతుందని హెచ్చరించాడు. " గత రెండేళ్లుగా పాకిస్థాన్ ప్రదర్శన క్రమంగా తగ్గుతోంది. సరైన దిశలో మనం పనిచేయకపోతే మరింత దగజారిపోయో ప్రమాదం ఉంది. మేనేజ్‌మెంట్, కోచ్‌లు, ప్లేయర్లను తరచూ మార్చడం వల్ల సమస్య పరిష్కారం కాదు. మనం ఎక్కడ తప్పు చేస్తున్నామో అని అందరూ కూర్చొని చర్చించాలి. ఇష్టమొచ్చినట్లు మార్పులు చేసే బదులు ఎక్కడ తప్పులు జరుగుతున్నాయో తెలుసుకోవాలి. జట్టులో ప్లేయర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల వారికి అవసరమైన కాన్ఫిడెన్స్ రాదు. అలా చేస్తే పరిస్థితి అలాగే ఉంటుంది." అని ఇంజమామ్‌ఉల్ హక్ హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అనుకున్నదొక్కటి అయినది ఒక్కటీ అన్నట్టుగా ఉంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పరిస్థితి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణతో లాభాలు వస్తాయనుకున్న పాక్?కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. టోర్నీ నిర్వహణతో పీసీబీకి రూ.700 కోట్లకు పైగా నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. ఖర్చు చేసిన రూ.869 కోట్లలో 85శాతానికి పైగా నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ టోర్నమెంట్? మొత్తంలో సొంతగడ్డపై పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడగలిగింది. లాహోర్‌లో తన తొలి మ్యాచ్‌లో ఓడిన పాకిస్థాన్ ఆ తర్వాత దుబాయ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఇక స్వదేశంలో బంగ్లాతో ఆడాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. గ్రూప్ దశలోనే పాకిస్థాన్ కథ ముగిసింది. టీమ్ఇండియా కారణంగా ఫైనల్ మ్యాచ్ కూడా పాక్?లో జరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం రావల్పిండి, లాహోర్, కరాచిలోని స్టేడియాలను పీసీబీ ఆధునీకరించింది. ఇందుకోసం అనుకున్న బడ్జెట్ కంటే 50 శాతం అనదంగా ఖర్చు చేసింది. టోర్నమెంట్? నిర్వహణతో భారీ నష్టాలు రావడం వల్ల పాక్? క్రికెట్ బోర్డు ఖర్చులు తగ్గించుకునే పనిలో పడింది. అందులో భాగంగా జాతీయ టీ20 ఛాంపియన్‌షిప్‌లో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును 90 శాతం తగ్గించింది. ఆటగాళ్లకు 5-స్టార్ సౌకర్యాలు ఇవ్వకుండా హాస్టల్స్‌లో బస ఏర్పాటు చేసింది పీసీబీ.




## క్రేజీ హీరోయిన్‌కు వాయిదా తిప్పలు

మలయాళ బ్యూటీ మాళవికా మోహనన్ ఇప్పటివరకు తెలుగులో డైరెక్ట్ సినిమా చేసింది లేకపోయినా అమ్మడికి టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. పలు డబ్బింగ్ సినిమాల ద్వారా మాళవిక తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. మాళవిక కెరీర్ మొదలుపెట్టి పదేళ్లు దాటుతున్నా అమ్మడికి ఆశించిన స్థాయిలో పేరు ప్రఖ్యాతులు రాలేదు.

ఆమె తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన వాళ్లంతా మంచి సక్సెస్ లు అందుకుని కెరీర్ లో ముందుకు దూసుకెళ్తుంటే మాళవిక మాత్రం ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో ఉంది. దానికి కారణం అమ్మడు ఒప్పుకున్న సినిమాలన్నీ ఏదొక కారణంతో వాయిదా పడటమే. మాళవిక కేవలం మలయాళంలో మాత్రమే కాకుండా తమిళ, హిందీ, కన్నడ ఇండస్ట్రీల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది.

కానీ మాళవికాకు ఏ భాషలోనూ సరైన గుర్తింపు దక్కలేదు. సరిగ్గా ఇదే టైమ్ లో అమ్మడికి టాలీవుడ్ నుంచి ఓ బంపరాఫర్ వచ్చింది. అదే మారుతి దర్శకత్వంలో ప్రభాస్ సరసన నటించే ఛాన్స్. ది రాజా సాబ్ మూవీలో మెయిన్ హీరోయిన్ మాళవిక అన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకుని తన సత్తా చాటాలనుకున్న మాళవికకు ఏదొక రూపంలో తనను బ్యాడ్ లక్ వెంటాడుతూనే ఉంది. వాస్తవానికి రాజా సాబ్ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ కావాల్సింది. కానీ ఇప్పుడా సినిమా కూడా టైమ్ కు రిలీజ్ కావడం లేదని టాలీవుడ్ లో చాలా బలమైన న్యూస్ వినిపిస్తోంది. రాజా సాబ్ సినిమాతో హిట్ కొట్టి టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వరుస ఛాన్సులు అందుకుని దూసుకెళ్లొచ్చనుకుంటే ఆ సినిమా వాయిదాతో అమ్మడి ఆశలన్నీ నీరు కారిపోయాయి.

సరే రాజా సాబ్ ఎలాగూ పోస్ట్ పోన్ అవుతుందిలే తమిళంలో అయినా సత్తా చాటుదామనుకుంటే కోలీవుడ్ లో కార్తీతో చేస్తున్న సర్దార్2 కు కూడా వాయిదా తప్పేలా కనిపించడం లేదు. వాస్తవానికి సర్దార్2 ఈ మే నెలలో రిలీజవాల్సింది కానీ ఇప్పుడు షూటింగ్ లో కార్తీకి కాలు గాయమవడంతో వైద్యులు అతనికి విశ్రాంతి సూచించారట. దీంతో అనుకోకుండా సర్దార్2 కు బ్రేక్ పడింది. ఈ రెండే కాదు మాళవిక చేతిలో మోహన్ లాల్ తో కలిసి చేస్తున్న హృదయపూర్వంలో సినిమా కూడా ఉంది. ఇటీవలే సెట్స్ పైకి వెళ్లిన ఈ సినిమా ఆగస్ట్ 25 రిలీజ్ టార్గెట్ గా పెట్టుకుంది. మరి ఈ సినిమా అయినా అనుకున్న టైమ్ కు వస్తుందా లేదా మాళవిక మరి కొంత టైమ్ ఎదురుచూడాల్సిందేనా అన్నది చూడాలి.



## వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్

చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



## మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463